ఏడో తరగతి నుంచే సివిల్స్‌?

గురుకుల పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న మా మనవడు ఐఏఎస్‌ తన లక్ష్యం అంటున్నాడు. మా ఇంట్లో ఇద్దరం ఉపాధ్యాయులం ఉన్నాం. ఇప్పటినుంచే తనను సివిల్స్‌ దిశగా సన్నద్ధ పరిచేదెలా? - జి.అశోక్‌, గోదూర్‌ (జగిత్యాల జిల్లా)

■ ఏడో తరగతి చదువుతున్న మీ మనవడిని ఇప్పటినుంచే అంత పెద్ద లక్ష్యానికి సిద్ధం చేయాల్సిన అవసరం లేదు. పిల్లల్ని ఐఐటీ పేరుతోనో, నీట్‌, సివిల్స్‌ అనో వయసుకి మించిన బరువులు పెట్టడం వల్ల వాళ్ళు జీవితంలో విపరీతమైన ఒత్తిడికి గురి అవుతూ ఇబ్బందులు పడుతున్నారు. కనీసం పదో తరగతి పూర్తి అయ్యేవరకు ఇలాంటి ఒత్తిళ్లకు గురి చేయకుండా వారు తరగతి పుస్తకాలను పూర్తిగా అర్థం చేసుకొని, ఇష్టంగా చదివేలా ప్రోత్సహించండి. చదువుతో పాటు మానసిక, శారీరక అభివృద్ధికి కావాల్సిన వాతావరణం ఉండేలా చూడండి. ఐఏఎస్‌ ఆఫీసర్‌ అవ్వాలన్నా, శాస్త్రవేత్త అవ్వాలన్నా, మరే ఉద్యోగం పొందాలన్నా హైస్కూల్లో చదివే సబ్జెక్టులపై గట్టి పట్టు ఉండాలి. భవిష్యత్తులో వారి చదువులకూ, రాయబోయే పోటీ పరీక్షలకూ హైస్కూల్‌ విద్య పునాది లాంటిది. సివిల్‌ సర్వీసెస్‌ లాంటి పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే విషయ పరిజ్ఞానం, సమస్యా పరిష్కార నైపుణ్యాలు, శాస్త్రీయ విశ్లేషణ, సృజనాత్మకత, భావప్రకటన సామర్థ్యం, సమాజంపై అవగాహన, సరైన నిర్ణయాలు తీసుకునే నేర్పు, నాయకత్వ లక్షణాలు చాలా అవసరం. ఇవన్నీ పాఠశాల విద్యలోనే నేర్చుకొనే అవకాశం ఉంటుంది. ప్రతి రోజూ వార్తా పత్రికలను చదువుతూ జాతీయ, అంతర్జాతీయ అంశాలపై క్రమంగా అవగాహన పొందటం ముఖ్యం. ప్రస్తుతం తన చదువుపై పూర్తి శ్రద్ధ పెట్టేందుకు అనువైన పరిస్థితుల్ని కల్పించండి.

- ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్‌, కెరియర్‌ కౌన్సెలర్

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

డీఆర్‌డీవోలో ప్రాజెక్ట్‌ పోస్టులు

హైదరాబాదులోని డిఫెన్స్‌ రిసెర్చ్‌ అండ్‌ డెవలప్‌మెంట్‌ ఆర్గనైజేషన్‌ (డీఆర్‌డీవో).. కాంట్రాక్టు ప్రాతిపదికన 11 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

● ప్రాజెక్ట్‌ స్టోర్‌ ఆఫీసర్‌: 01 ● ప్రాజెక్ట్‌ సీనియర్‌ అడ్మిన్‌ అసిస్టెంట్‌: 05 ● ప్రాజెక్ట్‌ అడ్మిన్‌ అసిస్టెంట్‌: 05

అర్హత: డిగ్రీ (బీఏ/ బీకాం/ బీఎస్‌సీ/ బీసీఏ)తో పాటు పని అనుభవం. **వయసు:** 56 ఏళ్లు మించకూడదు.

ఆన్‌లైన్‌ దరఖాస్తుకు చివరి తేదీ: 15-12-2023.

వెబ్‌సైట్‌: https://www.drdo.gov.in/

గ్రూప్‌-ఏ, బీ, సీ ఖాళీలు

ఉత్తర్‌ప్రదేశ్‌ నోయిడాలోని నేషనల్‌ ఇన్‌స్టిట్యూట్‌ ఆఫ్‌ ఓపెన్‌ స్కూలింగ్‌ (ఎన్‌ఐఓఎస్‌)... డైరెక్ట్‌ రిక్రూట్‌మెంట్‌ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

గ్రూప్‌ ఎ పోస్టులు
1. డిప్యూటీ డైరెక్టర్‌
2. అసిస్టెంట్‌ డైరెక్టర్‌
3. అకడమిక్‌ ఆఫీసర్‌

గ్రూప్‌ బి పోస్టులు
4. సెక్షన్‌ ఆఫీసర్‌
5. పబ్లిక్‌ రిలేషన్‌ ఆఫీసర్‌
6. ఈడీపీ సూపర్‌వైజర్‌
7. గ్రాఫిక్‌ ఆర్టిస్ట్‌
8. జూనియర్‌ ఇంజినీర్‌

గ్రూప్‌ సి పోస్టులు
9. అసిస్టెంట్స్‌
10. స్టెనోగ్రాఫర్‌
11. జూనియర్‌ అసిస్టెంట్స్‌
12. మల్టీ టాస్కింగ్‌ స్టాఫ్‌

మొత్తం ఖాళీలు: 62

అర్హత: పోస్టును అనుసరించి పదో తరగతి, 10+2, డిప్లొమా, డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీతో పాటు పని అనుభవం.

ఎంపిక: రాత పరీక్ష, స్కిల్‌ టెస్ట్‌, ఇంటర్వ్యూ ఆధారంగా. **ఆన్‌లైన్‌ దరఖాస్తుకు చివరి తేదీ:** 21-12-2023.

వెబ్‌సైట్‌: www.nios.ac.in

ఏలూరులో పారామెడికల్‌ పోస్టులు

ఏలూరులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాల, నర్సింగ్‌ కళాశాలలో ఒప్పంద/ ఔట్‌ సోర్సింగ్‌ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఉద్యోగ ప్రకటన వెలువడింది.

★ ఆఫీస్‌ సబార్డినేట్స్‌, ఈఎంటీ, కంప్యూటర్‌ ప్రోగ్రామర్‌, జనరల్‌ డ్యూటీ అటెండెంట్‌, ఫార్మసిస్ట్‌, ఎమర్జెన్సీ మెడికల్‌ టెక్నీషియన్‌, ల్యాబ్‌ టెక్నీషియన్‌ తదితరాలు.

అర్హత: పోస్టును అనుసరించి ఎస్‌ఎస్‌సీ, ఇంటర్‌, డిప్లొమా, డిగ్రీ, పీజీ, పీజీ డిప్లొమా.

వయసు: 42 సంవత్సరాలు మించకూడదు.

ఎంపిక: విద్యార్హత మార్కులు, అనుభవం, రిజర్వేషన్‌ ఆధారంగా.

దరఖాస్తు: ఆఫ్‌లైన్‌ దరఖాస్తులను 'ప్రిన్సిపల్‌ కార్యాలయం, ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కార్యాలయం, ఏలూరు' చిరునామాకు పంపించాలి.

దరఖాస్తుకు చివరి తేదీ: 11-12-2023.

వెబ్‌సైట్‌: https://eluru.ap.gov.in/notice_category/recruitment/

ల్యాబ్‌ అటెండెంట్‌, నర్సింగ్‌ ఆర్డర్లీలు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైద్య సంస్థల్లో 72 వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

వైద్య సంస్థలు: ప్రభుత్వ వైద్య కళాశాల/ సూపర్‌ స్పెషాలిటీ హాస్పిటల్‌ (అనంతపురం), ప్రభుత్వ జనరల్‌ హాస్పిటల్‌ (అనంతపురం), కాలేజ్‌ ఆఫ్‌ నర్సింగ్‌ (అనంతపురం).

ఖాళీలు: ల్యాబ్‌ అటెండెంట్స్‌, నర్సింగ్‌ ఆర్డర్లీ, అటెండర్‌, డెంటల్‌ టెక్నీషియన్‌, ఎలక్ట్రీషియన్‌, డేటా ఎంట్రీ ఆపరేటర్‌ తదితరాలు.

అర్హత: పోస్టును అనుసరించి ఎస్‌ఎస్‌సీ, ఇంటర్‌, డిప్లొమా, డిగ్రీ, పీజీ, పీజీ డిప్లొమా.

వయసు: 42 సంవత్సరాలు మించకూడదు.

ఎంపిక: విద్యార్హత మార్కులు, అనుభవం, రిజర్వేషన్‌ ఆధారంగా.

దరఖాస్తు: ఆఫ్‌లైన్‌ దరఖాస్తులను 'ప్రిన్సిపల్‌ కార్యాలయం, ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కార్యాలయం, అనంతపురం' చిరునామాకు పంపించాలి.

దరఖాస్తుకు చివరి తేదీ: 4-12-2023.

వెబ్‌సైట్‌: https://ananthapuramu.ap.gov.in/notice_category/recruitment/

సివిల్‌ సప్లైస్‌లో టెక్నికల్‌ అసిస్టెంట్‌లు

రాజమహేంద్రవరంలోని ఆంధ్రప్రదేశ్‌ రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్‌ లిమిటెడ్‌, జిల్లా కార్యాలయం తూర్పుగోదావరి జిల్లాలో ఒప్పంద ప్రాతిపదికన 12 టెక్నికల్‌ అసిస్టెంట్‌ గ్రేడ్‌-3 పోస్టుల నియామకానికి ఆఫ్‌లైన్‌ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

అర్హత: బీఎస్సీ (అగ్రికల్చర్‌/ హార్టికల్చర్‌ / బయోటెక్నాలజీ/ డ్రైల్యాండ్‌ అగ్రికల్చర్‌/ బాటనీ).

వయసు: 35 ఏళ్లు మించకూడదు.

ఎంపిక: అకడమిక్‌ మార్కులు, పని అనుభవం, అదనపు విద్యార్హతల ఆధారంగా.

దరఖాస్తు: నిర్ణీత నమూనాలో ఆఫ్‌లైన్‌ దరఖాస్తులను సంబంధిత ధ్రువపత్రాల నకళ్లను జతచేసి రిజిస్టర్‌ పోస్టు ద్వారా లేదా వ్యక్తిగతంగా 'డిస్ట్రిక్ట్‌ సివిల్‌ సప్లైస్‌ మేనేజర్‌ ఆఫీస్‌, ఏపీ పౌర సరఫరాల కార్పొరేషన్‌ లిమిటెడ్‌, జిల్లా కార్యాలయం, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా' చిరునామాకు పంపాలి.

దరఖాస్తుకు చివరి తేదీ: 5-12-2023.

వెబ్‌సైట్‌: https://eastgodavari.ap.gov.in/notice_category/recruitment/

ఏపీఎస్సీఎస్సీఎల్‌లో అకౌంటెంట్‌లు

నెల్లూరులోని ఆంధ్రప్రదేశ్‌ స్టేట్‌ సివిల్‌ సప్లైస్‌ కార్పొరేషన్‌ లిమిటెడ్‌, జిల్లా కార్యాలయం- కాంట్రాక్ట్‌ ప్రాతిపదికన సిబ్బంది నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

★ **అకౌంటెంట్‌ గ్రేడ్‌ III:** 02
★ **డేటా ఎంట్రీ ఆపరేటర్‌:** 02

అర్హత: డిగ్రీతో పాటు కంప్యూటర్‌ పరిజ్ఞానం, ఎంకాం.

వయసు: 35 సంవత్సరాలు మించకూడదు.

దరఖాస్తు: ఆఫ్‌లైన్‌ దరఖాస్తులను 'జిల్లా పౌర సరఫరాల మేనేజర్‌ కార్యాలయం, ఏపీఎస్సీఎస్సీఎల్‌, వేదాయపాళెం, నెల్లూరు' చిరునామాకు పంపాలి.

దరఖాస్తుకు చివరి తేదీ: 30-11-2023.

వెబ్‌సైట్‌: https://spsnellore.ap.gov.in/notice_category/recruitment/

ఆటలతో.. ఎన్ని మార్గాలో!

స్పోర్ట్స్‌ మేనేజ్‌మెంట్‌.. క్రీడలకు సంబంధించి ప్రస్తుతం అందుబాటులో ఉన్న చదువుల్లో అధిక ఆదరణ పొందుతున్న కోర్సు ఇది. ఎందుకంటే దీని ద్వారా అనేక కెరియర్లలోకి సునాయాసంగా ప్రవేశించే అవకాశం ఉంది. కోర్సు పూర్తిచేసిన అభ్యర్థులు తక్కువ పోటీ, అధిక అవకాశాలు ఉన్న స్పోర్ట్స్‌ సంబంధిత ఉద్యోగాల్లో రాణించవచ్చు. అవేంటో పూర్తి వివరాలు చూద్దామా!

మేనేజ్‌మెంట్‌ రంగంలో క్రీడలు ప్రత్యేకమైనవి. ఆటలంటే ఆసక్తి ఉండి ఆ రంగంలో నేరుగా ప్రవేశించే ఉద్దేశం లేనివారికి ఇది ఉత్తమ ప్రత్యామ్నాయం. ఆటలకు దగ్గరగా ఉంటూ ఆర్థికంగా లాభదాయకమైన కెరియర్‌ కావాలి అనుకునే వారు స్పోర్ట్స్‌ మేనేజ్‌మెంట్‌ కోర్సుల ద్వారా ఈ ఉద్యోగాల్లోకి ప్రవేశించవచ్చు. ఇందులో వివిధ రకాలు ఉన్నాయి.

ఈవెంట్‌ మేనేజ్‌మెంట్‌

క్రీడలు, మార్కెటింగ్‌ కార్యకలాపాలను కలగలిపి అనేక ఉద్యోగావకాశాలు ఉన్నాయి. అందులో 'స్పోర్ట్స్‌ ఈవెంట్‌ మేనేజ్‌మెంట్‌' ప్రధానమైనది. మ్యాచ్‌లు, ఇతర క్రీడా సంబంధిత కార్యక్రమాలు దేశవిదేశాల్లో ప్రణాళికాబద్ధంగా జరగడంలో వీరు ముఖ్యపాత్ర పోషిస్తారు. టోర్నమెంట్‌లు, టీమ్‌ డిన్నర్స్‌, అవార్డు కార్యక్రమాలు.. ఇలాంటివన్నీ జాగ్రత్తగా ప్లాన్‌ చేస్తారు. అనుభవాన్ని బట్టి ముఖ్యమైన స్పోర్ట్స్‌ లీగ్స్‌, కాంప్లెక్స్‌లు, క్రీడా సంస్థలకు పనిచేసే వీలుంటుంది.

« వీరు కార్యక్రమానికి సంబంధించిన సహాయ ఉద్యోగులను నియమించుకోవడంలో నిర్ణయాలు తీసుకుంటారు. ఈవెంట్‌ కాంట్రాక్టర్లతో వివిధ అంశాలపై చర్చించడం, వేదికలను నిర్ణయించడం, షెడ్యూల్స్‌కు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవడం, వేదిక అన్నివిధాలా సిద్ధంగా ఉందో లేదో పరిశీలించడం, కార్యక్రమం సజావుగా సాగేలా అన్ని విధాలైన చర్యలూ తీసుకోవడం.. ఇలా వివిధ రకాల విధులుంటాయి.

« వీరికి క్రీడలపై అవగాహనతోపాటు చక్కని కమ్యూనికేషన్‌ స్కిల్స్‌, బజ్జెటింగ్‌ నైపుణ్యాలు, పెద్దస్థాయి కార్యక్రమాలను ఎటువంటి ఇబ్బందీ లేకుండా నిర్వహించగలిగే సామర్థ్యం, పరిస్థితులను చక్కబెట్టే తెలివి, నెట్‌వర్కింగ్‌ నైపుణ్యాలు ఉండాలి.

మీడియా

క్రీడలకు సంబంధించిన వార్తాంశాలను ప్రపంచానికి తెలిపే స్పోర్ట్స్‌ మీడియా సుస్థిరమైన రంగం మాత్రమే కాదు, అధికావకాశాలను అందించగలిగేది. స్పోర్ట్స్‌ ఇన్ఫర్మేషన్‌ అనలిస్ట్‌ నుంచి జర్నలిస్ట్‌ వరకూ.. ఫొటోగ్రాఫర్‌ నుంచి ఎడిటర్‌ వరకూ ఇందులో చాలా పోస్టులున్నాయి. పత్రికలు, టీవీ, రేడియో, డిజిటల్‌ వేదికల్లో ప్రొడక్షన్‌, టెక్నికల్‌ విభాగాల్లో పనిచేసే వారంతా ఈ కోవలోకే వస్తారు. ప్రస్తుతం ఉన్న దాదాపు ప్రతి మీడియా సంస్థకు ప్రత్యేక క్రీడా విభాగాలున్నాయి. వీటన్నింటిలోనూ ఉద్యోగం, ఇంటర్న్‌షిప్‌ల కోసం అభ్యర్థులు ప్రయత్నించవచ్చు.

రిటైలింగ్

భారత్‌లో కొన్నేళ్లుగా క్రీడా సంబంధిత వస్తువుల ఉత్పత్తి పరిశ్రమ స్థిరమైన అభివృద్ధిని నమోదు చేస్తూ వస్తోంది. ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన పెరుగుతూ ఉండటంతో చాలామంది ఆటలు, ఇతర శారీరక శ్రమను పెంచి తద్వారా ఆరోగ్యకరంగా ఉంచే విధానాలవైపు అడుగులు వేస్తున్నారు. దీనివల్ల స్పోర్ట్స్‌ ఎక్విప్‌మెంట్‌, సంబంధిత వ్యాపారం బాగా పెరిగింది. ప్రభుత్వం పెట్టుబడులు పెడుతూ నేషనల్‌ స్పోర్ట్స్‌ అకాడమీలను నెలకొల్పడంతో ఈ అంశానికి మరింత ప్రాధాన్యం ఏర్పడింది. మనదేశంలో అధికంగా ఉన్నది 'ఆర్గనైజ్డ్‌ రిటైలింగ్‌'. ఇటీవల ఆన్‌లైన్‌ రిటైలింగ్‌ పెరగడంతోపాటు చిన్న తరహా పరిశ్రమల వ్యాపారం కూడా అధికంగా జరుగుతోంది. అందువల్ల దీనిలో అవకాశాలు ఎక్కువ. ఈ తరహా కెరియర్‌లోకి రావాలి అనుకునేవారు డిగ్రీ అందుకున్నాక రిటైలింగ్‌, మాన్యుఫ్యాక్చరింగ్‌ పరిశ్రమలో పనిచేయడం ద్వారా తమ ప్రయాణం ప్రారంభించవచ్చు. వీరికి క్రీడా సంబంధిత వస్తువులపై అవగాహన ఉండటంతోపాటు మార్కెటింగ్‌ నైపుణ్యాలు తప్పనిసరిగా ఉండాలి.

మార్కెటింగ్‌ అండ్‌ అడ్వర్టైజింగ్‌

క్రీడా పరిశ్రమలో మార్కెటింగ్‌, సేల్స్‌ విభాగంలో పనిచేయాలి అనుకునేవారికి ఇదో మంచి అవకాశం. ఈ విభాగంలో ఉన్నవారు క్రీడా బృందాలు, ఆటగాళ్లు, ఏజెన్సీలు, ఈవెంట్లు, వేదికలు.. ఇలా దేనికైనా, ఎవరికైనా ప్రచార సేవలు అందిస్తారు. తద్వారా వారి మార్కెట్‌ పెరిగేందుకు దోహదం చేస్తారు. ఇందులో మేనేజ్‌మెంట్‌, సేల్స్‌, మార్కెటింగ్‌, కంటెంట్‌ క్రియేషన్‌.. ఇలా విభిన్నమైన పోస్టుల్లో పనిచేయొచ్చు. వీరికి ప్రధానంగా మార్కెటింగ్‌ నైపుణ్యాలు ఉండాలి.

ఏజెంట్‌

ప్రొఫెషనల్‌ స్పోర్ట్స్‌ పరిశ్రమలో పనిచేయాలి అనుకునేవారికి స్పోర్ట్స్‌ ఏజెంట్‌ ఒక చక్కని కెరియర్‌ ఆప్షన్‌. ఈ ఏజెంట్లు అథ్లెట్లు, ప్లేయర్లను వెనక ఉండి నడిపిస్తారు. ఆటగాళ్లకు కెరియర్‌లో వీరు అన్నివిధాలా సహాయకారులుగా ఉంటారు. కాంట్రాక్టులు, డీల్స్‌ మాట్లాడటం, ఆటగాళ్లు సరైన నిర్ణయాలు తీసుకునేలాగానూ, అలాగే వాటి అమల్లో సాయం చేసేలా ఉండటం వంటి పనులుంటాయి. ఆటగాళ్ల ప్రొఫెషనల్‌ నెట్‌వర్క్‌ను నడిపించడంలో ఏజెంట్లది కీలకపాత్ర. వీరికి అద్భుతమైన మేనేజ్‌మెంట్‌, ఇంటర్‌పర్సనల్‌ స్కిల్స్‌ ఉండాలి. అన్నింటికంటే ముఖ్యంగా నెట్‌వర్కింగ్‌ బాగుండాలి. వీరి నిర్ణయాలు, పనితీరు ఆటగాళ్లకు లాభదాయకంగా, కొత్త అవకాశాలు సృష్టించేలా ఉండాలి. అందువల్ల వీరికి చాలా ప్రాముఖ్యం ఉంది.

కోర్సులిలా..

ఇంటర్‌ తర్వాత గ్రాడ్యుయేషన్‌ స్థాయిలో స్పోర్ట్స్‌ మేనేజ్‌మెంట్‌ కోర్సు పూర్తిచేసిన తర్వాత ఈ కెరియర్లలో దేన్నయినా ఎంచుకునే వీలుంటుంది. యూజీ తర్వాత పీజీ కోర్సుల్లోనూ చేరవచ్చు. మన దేశంలో ఉన్న ప్రముఖ క్రీడా విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాల్లో ఈ కోర్సు అందుబాటులో ఉంది. నేషనల్‌ స్పోర్ట్స్‌ యూనివర్సిటీ- మణిపూర్‌, నేషనల్‌ అకాడమీ ఆఫ్‌ స్పోర్ట్స్‌ మేనేజ్‌మెంట్‌ - ముంబయి, ఇంటర్నేషనల్‌ ఇన్‌స్టిట్యూట్‌ ఆఫ్‌ స్పోర్ట్స్‌ మేనేజ్‌మెంట్‌ - ముంబయి, ఇన్‌స్టిట్యూట్‌ ఆఫ్‌ స్పోర్ట్స్‌ మేనేజ్‌మెంట్‌ - పుణె.. ఇలా ప్రముఖ కళాశాలల్లో స్పోర్ట్స్‌ కోర్సులు అభ్యసించవచ్చు.

ఎయిర్‌పోర్ట్స్‌ అథారిటీ ఆఫ్‌ ఇండియా కార్గో లాజిస్టిక్స్‌ అండ్‌ అలైడ్‌ సర్వీసెస్‌ కంపెనీ లిమిటెడ్‌ (ఏఏఐసీఎల్‌ఏఎస్‌) 906 సెక్యూరిటీ స్క్రీనర్‌ (ఫ్రెషర్‌) పోస్టులను భర్తీచేయనుంది. దేశంలో ఎక్కడైనా పనిచేయడానికి సిద్ధంగా ఉన్న అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

సెక్యూరిటీ స్క్రీనర్‌గా చేరతారా?

AAICLAS Speed • Reliability • Sustainability

01.11.2023 నాటికి 60 శాతం మార్కులతో డిగ్రీ పాసైన జనరల్‌ అభ్యర్థులు దరఖాస్తుకు అర్హులు. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులైతే 55 శాతం మార్కులు సరిపోతాయి.

● ఇంగ్లిష్‌, హిందీ భాషల్లో రాసే, మాట్లాడగలిగే నైపుణ్యం ఉండాలి. స్థానిక భాష తెలిసి ఉండాలి.

● 01.11.2023 నాటికి 27 సంవత్సరాలు మించకూడదు.

● ఎంపికైన అభ్యర్థులు ఎయిర్‌పోర్టులు, కార్గో కాంప్లెక్సుల్లో కార్గో స్క్రీనింగ్‌, సెక్యూరిటీ విధులను నిర్వర్తించాలి.

జనరల్‌/ఓబీసీ అభ్యర్థులకు దరఖాస్తు ఫీజు రూ.750. ఎస్సీ/ఎస్టీ, ఈడబ్ల్యూఎస్‌, మహిళా అభ్యర్థులకు రూ.100. ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించాలి.

ఆన్‌లైన్‌ దరఖాస్తుకు చివరి తేదీ: 08.12.2023

వెబ్‌సైట్‌: www.aaiclas.aero

ఎంపిక విధానం

వచ్చిన దరఖాస్తుల నుంచి షార్ట్‌లిస్ట్‌ను తయారుచేసి అభ్యర్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తారు. కలర్‌ బ్లైండ్‌నెస్‌ దృశ్య, వినికిడి సమస్యలు ఉండకూడదు. భావవ్యక్తీకరణ సామర్థ్యం, శారీరక దృఢత్వం ఉండాలి.

గరిష్ఠ వయసులో ఎస్సీ/ఎస్టీలకు 5 ఏళ్లు, ఓబీసీ (ఎన్‌సీఎల్‌)లకు 3 ఏళ్లు, ఎక్స్‌-సర్వీస్‌మెన్‌ అభ్యర్థులకు 5 ఏళ్ల సడలింపు ఉంటుంది.

వైద్య పరీక్షల అనంతరం అభ్యర్థులను.. ఫిక్స్‌డ్‌ టర్మ్‌ కాంట్రాక్ట్‌ బేసిస్‌లో మూడేళ్ల కాలానికి ఎంపిక చేస్తారు. ఏడాదిపాటు ప్రొబేషన్‌ వర్తిస్తుంది. ఈ సమయంలో నెలకు రూ.15,000 స్టైపెండ్‌ చెల్లిస్తారు.

ఎంపికైన అభ్యర్థులకు కొన్ని కోర్సుల్లో శిక్షణనిస్తారు. వీటిల్లో తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాలి.

- ఏఏఐసీఈసీ ఇండక్షన్‌ కోర్స్‌ - 5 రోజులు
- ఎట్‌ ఎయిర్‌పోర్ట్‌/ఆర్‌ఏ - మూడు నెలలు
- ఏఏఐసీఈసీ బేసిక్‌ కోర్స్‌ - 14 రోజులు
- ఎట్‌ ఎయిర్‌పోర్ట్‌ - నెల రోజులు
- స్క్రీనర్స్‌ ప్రీ-సర్టిఫికేషన్‌ కోర్సు - 3 రోజులు
- టెస్టింగ్‌ అండ్‌ సర్టిఫికేషన్‌ ఆఫ్‌ స్క్రీనర్‌ - 2 రోజులు

ఈ శిక్షణలన్నింటినీ ఆరు నెలల వ్యవధిలో పూర్తిచేయాలి. ఒక్కో పరీక్షను రెండు ప్రయత్నాల్లో పూర్తిచేయొచ్చు. మొదటి ప్రయత్నంలో విఫలమైనట్టయితే అభ్యర్థి స్టైపెండ్‌ను నెలకు రూ.15,000 నుంచి రూ.10,000 తగ్గిస్తారు. రెండుసార్లూ విఫలమైనట్లయితే కాంట్రాక్ట్‌ను రద్దు చేస్తారు.

శిక్షణను పూర్తిచేసుకున్న అభ్యర్థులకు మొదటి ఏడాది నెలకు రూ.30,000 వేతనం చెల్లిస్తారు. రెండో ఏడాది రూ.32,000, మూడో ఏడాది రూ.34,000. దీనికి అదనంగా టూర్లకు వెళ్లినప్పుడు టీఏ/డీఏ/లాడ్జింగ్‌, బోర్డింగ్‌ సదుపాయాలూ ఉంటాయి. ఉద్యోగికీ, కుటుంబ సభ్యులకూ వర్తించే విధంగా పీఎఫ్‌, గ్రాట్యుటీ, మెడికల్‌ ఇన్సూరెన్స్‌ సదుపాయాలు ఉంటాయి.

ఎంపికైన అభ్యర్థులను సంస్థ పాలనాపరమైన అవసరాల నిమిత్తం చెన్నై, కోల్‌కతా, గోవా, కోజీకోడ్‌ (కాలికట్‌), వారణాసి, శ్రీనగర్‌, వడోదరా, మదురై, తిరుపతి, రాయ్‌పుర్‌, జైజాగ్‌, ఇండౌర్‌, అమృత్‌సర్‌, భువనేశ్వర్‌, అగర్తలా, పోర్ట్‌బ్లెయిర్‌, తిరుచి, డెహ్రాడూన్‌, పుణె, సూరత్‌, లేహ్‌, పట్నాల్లో ఎక్కడైనా నియమించవచ్చు.

తాజా ఇంటర్న్‌షిప్‌లు

హైదరాబాద్‌లో

బీఎం ఇన్నోవేషన్స్‌

1.ప్రాజెక్ట్‌ మేనేజ్‌మెంట్‌ టెక్‌
స్టైపెండ్‌: నెలకు రూ.2,000-5,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 4, 2023
అర్హతలు: ఎఫెక్టివ్‌ కమ్యూనికేషన్‌, ప్రాజెక్ట్‌ మేనేజ్‌మెంట్‌ నైపుణ్యాలు
☛ internshala.com/i/800c0f

2.ఆపరేషన్స్‌
స్టైపెండ్‌: నెలకు రూ.2,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 1, 2023
అర్హతలు: ఇంగ్లిష్‌ మాట్లాడటం, మార్కెట్‌ అనాలిసిస్‌, ఎంఎస్‌-ఎక్సెల్‌, ఎంఎస్‌-పవర్‌పాయింట్‌, ఎంఎస్‌-వర్డ్‌ నైపుణ్యాలు
☛ internshala.com/i/7c145f

మార్‌కమోర్‌ కన్సల్టింగ్‌

1. బిజినెస్‌ డెవలప్‌మెంట్‌
స్టైపెండ్‌: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: నవంబరు 30, 2023
అర్హతలు: క్లయింట్‌ రిలేషన్‌షిప్‌, ఎఫెక్టివ్‌ కమ్యూనికేషన్‌, లీడ్‌ జనరేషన్‌ నైపుణ్యాలు
☛ internshala.com/i/cebb62

2. సోషల్‌ మీడియా మార్కెటింగ్‌
స్టైపెండ్‌: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: నవంబరు 30, 2023
అర్హతలు: కంటెంట్‌, ఫేస్‌బుక్‌, ఇన్‌స్టాగ్రామ్‌, సోషల్‌ మీడియా మార్కెటింగ్‌ నైపుణ్యాలు
☛ internshala.com/i/1b37b5

3.హ్యూమన్‌ రిసోర్సెస్‌
స్టైపెండ్‌: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: నవంబరు 30, 2023
అర్హతలు: ఇంగ్లిష్‌ మాట్లాడటం, రాయడం, ఎంఎస్‌-ఎక్సెల్‌, ఎంఎస్‌-ఆఫీస్‌, ఎంఎస్‌-వర్డ్‌ నైపుణ్యాలు
☛ internshala.com/i/b68183

4.సెర్చ్‌ ఇంజిన్‌ ఆప్టిమైజేషన్‌
స్టైపెండ్‌: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 5, 2023
అర్హతలు: ఎస్‌ఈఓ, సోషల్‌ మీడియా మార్కెటింగ్‌ నైపుణ్యాలు
☛ internshala.com/i/6bf520

బిజినెస్‌ జర్నలిజం

సంస్థ: సీడ్‌ ఫండ్స్‌
స్టైపెండ్‌: నెలకు రూ.7,000-10,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 6, 2023
అర్హతలు: బిజినెస్‌ అనాలిసిస్‌, బిజినెస్‌ రిసెర్చ్‌ కంటెంట్‌ రైటింగ్‌, ఇన్వెస్టింగ్‌, ఎంఎస్‌-ఎక్సెల్‌, ఎంఎస్‌-వర్డ్‌, రిపోర్ట్‌ రైటింగ్‌ నైపుణ్యాలు
☛ internshala.com/i/d93a9b

ప్రొక్యూర్‌మెంట్‌ మేనేజ్‌మెంట్‌

సంస్థ: ది అఫర్డబుల్‌ ఆర్గానిక్‌ స్టోర్‌
స్టైపెండ్‌: నెలకు రూ.15,000-20,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 25, 2023
అర్హతలు: ఎఫెక్టివ్‌ కమ్యూనికేషన్‌, ఇంగ్లిష్‌ మాట్లాడటం, రాయడం, ఎంఎస్‌-ఆఫీస్‌, టైమ్‌ మేనేజ్‌మెంట్‌ నైపుణ్యాలు
☛ internshala.com/i/45aa96

గ్రాఫిక్‌ డిజైన్‌

సంస్థ: మెలూహా ఇంటర్నేషనల్‌ స్కూల్‌
స్టైపెండ్‌: నెలకు రూ.8,000-10,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 5, 2023
అర్హతలు: అడోబ్‌ ఇలస్ట్రేటర్‌, ఫొటోషాప్‌, ఎక్స్‌డీ, ఫిగ్మా నైపుణ్యాలు
☛ internshala.com/i/ea548c

వేర్‌హౌస్‌ ఆపరేషన్స్‌

సంస్థ: మెటాగ్రో
స్టైపెండ్‌: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 4, 2023
అర్హతలు: ఎఫెక్టివ్‌ కమ్యూనికేషన్‌, ఇంగ్లిష్‌ మాట్లాడటం, ఎంఎస్‌-ఆఫీస్‌ నైపుణ్యాలు
☛ internshala.com/i/2caa40

విశాఖపట్నంలో

డేటా సైన్స్‌ (ఏఐ/మెషీన్‌ లెర్నింగ్‌ అండ్‌ ఎన్‌ఎల్‌పీ)

సంస్థ: ఎడ్యుకేర్‌ఇట్‌
స్టైపెండ్‌: నెలకు రూ.2,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 2, 2023
అర్హతలు: అల్గారిథమ్స్‌, కంప్యూటర్‌ విజన్‌, మెషీన్‌ లెర్నింగ్‌, నాచురల్‌ లాంగ్వేజ్‌ ప్రాసెసింగ్‌, పైతాన్‌ నైపుణ్యాలు
☛ internshala.com/i/bb7b4e

సేల్స్‌ అండ్‌ మార్కెటింగ్‌

సంస్థ: ఆపిల్‌టన్‌ ఇన్నోవేషన్స్‌
స్టైపెండ్‌: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 4, 2023
అర్హతలు: ఎఫెక్టివ్‌ కమ్యూనికేషన్‌, సేల్స్‌, మార్కెటింగ్‌ నైపుణ్యాలు
☛ internshala.com/i/7a0559